05ATP03_05ATP03.qxd 03-11-2025 PM 11:53 Page 1



శ్రీ సత్యసాయి జిల్లా మరి సిరా మండలం నీలకంఠాపురం గ్రామంలో సోమవారం ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్ అనుబంధంగా నీలకంఠాపురం డాక్టర్ శాంతా మరియు డాక్టర్ జయరావు నేత్రాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాల దృశ్యాలు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు అనధికారులు, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు .














## సామాజిక సేవ ప్రతి ఒక్కరి బాధ్యత

భవాని రవికుమార్



మొక్కలు నాటుతున్న దృశ్యం

**అనంతపురం రూరల్, నవంబర్ 03 ప్రభాతవార్త**

కురుగుంట గ్రామ పరిధిలో రైతు భరోసా కేంద్రం నందు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 మరియు ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి.భవాని రవి కుమార్, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజల గావించి స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.విష్ణు ప్రియ నేతృత్వంలో వారం రోజులపాటు విద్యార్థులతో సామాజిక సేవ లో భాగంగా ఎన్ఎస్ఎస్ కురుగుంట గ్రామం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛందంగా భాగంలో విద్యార్థులు సామాజిక స్పృహతో పరిసరాల పరిశుభ్రత మరియు పచ్చదనం మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం విష్ణు ప్రియ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ ఆదేశాల మేరకు మరియు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ మార్గదర్శకంలో స్వచ్ఛంద సంస్థలైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సహకారాలతో వారం రోజులపాటు అనేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పరచడంలో మమేకమయ్యారని ఈ ముగింపు వేడుకలలో వచ్చిన అతిథులకు కురుగుంట స్థానిక నాయకులకు, ప్రజలకు మరియు సామాజిక సేవా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, కార్యదర్శి మోహన్ కృష్ణ , పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ బి .జీవన్ కుమార్, మై భారత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి .శ్రీనివాసులు ,కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ మణిదీపిక, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుల సుంకర రమేష్, సభ్యులు కే .మహేంద్ర, శిరీష, జాతీయ సేవ పథకం వాలంటీర్లు తేజస్విని ,వెంకట సాయి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఎపిఎస్పిడిసిఎల్ డయల్ యువర్ సిఎండి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు

**సమస్యల సత్వర పరిష్కారానికి నోడల్ ఆఫీసర్ల నియామకం**

**ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ వెల్లడి**

**అనంతపురం కలెక్టరేట్ నవంబరు 3 ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ దక్షి ణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎపిఎస్పిడిసిఎల్ వినూత్నంగా దయల్ యువర్ సిఎండి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించే ఈ మొట్టమొదటి కార్యక్రమాన్ని సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి 87 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, గృహాలపై వెళ్ళే విద్యుత్ లైన్లు, పాఠశాల ప్రాంగణంలో వున్న విద్యుత్ లైన్ల మార్పు, కాలిపోయిన చోరీకి గురైన ట్రాన్స్ ఫార్మర్లను మార్చడంలో జాప్యం, లోఓల్టేజ్ సమస్యతో విద్యుత్ పరికరాలు కాలిపోవడం, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్ లైన్లు, స్తంభాల మార్పిడి, ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ సమస్యలపై వారికి సిఎండి శివశంకర్ లోతేటి సమాధానమిస్తూ సంస్థ పరిధిలో వినియోగదారుల సమస్యలను స్వయంగా తెసుకుకోవాలనే ధ్యేయంతోనే కార్పొరేట్ కార్యాలయంలో మొట్టమొదటగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. వినియోగదారుల సమస్యలను ఆయా ప్రాంతాల్లో సాంకేతిక అంశాలను పరిగణలోనికి తీసుకుని సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో ప్రతి జిల్లాకు ఒక చీఫ్ జనరల్ మేనేజర్/జనరల్ మేనేజర్ స్థాయి అధికారిని నోడల్ ఆఫీసర్ గా నియమించినట్లు తెలిపారు. నోడల్ ఆఫీసర్లు ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి, అవి పరిష్కారం అయ్యేంత వరకు స్వయంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. వినియోగదారుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ అనంతపురం ఎస్ ఈ శేషాద్రి శేఖర్, టెక్నికల్ , హెచ్ఆర్ డి కె. గురవయ్య, డైరెక్టర్ ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పి. హెచ్. జానకిరామ్, జె. రమణా దేవి, కె. ఆదిశేషయ్య, యం. ఉమాపతి, యం. మురళీ కుమార్, జనరల్ మేనేజర్లు సి. హెచ్. రామచంద్రరావు, జి. చక్రపాణి, డి. సురేంద్ర రావు, పి. భాస్కర్ రెడ్డి, డి. జగదీష్, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. చంద్ర శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం

- బిజెపి జనరల్ సెక్రెటరీ ఆంజినేయులు



కరపత్రాలను పంపిణీ చేస్తున్న బిజెపి నేతలు

**శింగనమల, నవంబర్ 3 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్బర్ భారత్ అనే నినాదంతో దేశ ప్రజల్లో స్వదేశీ భావనను పెంపొందించేందుకు ప్రతి ఇంటా స్వదేశీ-ఇంటింటా స్వదేశీకి పిలుపునిచ్చిందని బిజెపి జనరల్ సెక్రెటరీ ఆంజినేయులు పేర్కొన్నారు. సోమవారం శింగనమల మండల కేంద్రంలో బిజెపి జనరల్సెక్రెటరీ ఆంజినేయులు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి స్వదేశీ వస్తువులను వాడాలని, భారతీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అలాగే బిజెపిని మండల స్థాయిలో మరింత బలపర్చడం, అభివృద్ధి దిశగా తీసుకెళ్లే విధానాలపై మండల కమిటీతో సమావేశం నిర్వహించి సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఓబిరెడ్డి, అంజన్రెడ్డి, రవిరాజు, మల్లెల శ్రీనివాసులు, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో నేను సైతం

**రాప్తాడు, నవంబర్ 3 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని టిడిపి నాయకుడు అనంతనేని ఎర్రిస్వామి పేర్కొన్నారు. రాప్తాడు మండల పరిధిలోని జి.కొత్తపల్లి గ్రామంలో రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు అభివృద్ధిలో నేను సైతం అంటూ గ్రామంలోని రైతుల పొలాలకు వెళ్లే దారులు వర్షాలకు గుంతలు గుంతలుగా ఏర్పడ్డాయి. రైతుల పొలాలకు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు విషయం తెలుసుకుని రెండు దారులకు మట్టి పనులు చేయించారు. అలాగే రోడ్లకు ఇరువైపులా కంప చెట్లు రాళ్లు తొలగించారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అనంతనేని రామకృష్ణ, మాల నగేష్ నడిమింటి కొండారెడ్డి రామానాయుడు, సోమర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితుడికి ఐదు సం॥ జైలుశిక్ష

10 వేలు జరిమాన

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 3 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా తాడిమర్రి మండలం. మరువపల్లి గ్రామానికి చెందిన ముడియం అమర్నాథ రెడ్డి ( 36) నిందితునికి సోమవారం జిల్లా జడ్జి ఐదు సంవత్సరాల శిక్ష పదివేల రూపాయలు జరిమానా మరో, పదివేల రూపాయలు బాధితురాలకు చెల్లించాలని జిల్లా జడ్జి ఆదేశాలు ఇచ్చారు. 2022 వ సం., ఏప్రిల్ 18 తేదీన , రాత్రి 2.30 గంటల సమయంలో ఐదేళ్ల మైనర్ బాలిక తన తల్లి తో పాటు హైదరాబాదు నుండి ఓ ప్రయివేట్ బస్ లో అనంతపురం వస్తూ ఉండగా అదే బస్ లో ప్రయాణం చేస్తున్న పై సదరు నిందితుడు బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. గమనించి మందలించడమే కాకుండా అనంతపురం వచ్చాక మైనర్ బాలిక తల్లి ఫిర్యాది మేరకు స్థానిక మహిళా పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. అప్పటి మహిళ ఎస్సై సులోచన ఎస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు లో అనంతపురం జిల్లా ఫోక్సో కోర్టు జడ్జ్ చిన్న బాబు సాక్షులను విచారించి, నేరం రుజువు కావడంతో నిందితుడికి ఐదు సం., జైలు శిక్ష, 10 వేలు జరిమాన విధిస్తూ తీర్పు చెప్పారు. బాధితురాలకు 10000 రూపాయలు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు మహిళా డి.ఎస్.పి. ఎస్. మహబూబ్ బాషా కోర్టు మానిటరింగ్ సిస్టం సీఐ. భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు నాగార్జున, రజాక్, కిరణ్ కుమార్ లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరచి నిందితునికి శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు.

## బాలికపై అత్యాచార యత్నం

**నల్లచెరువు నవంబర్ 3, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కె.పూలకుంట గ్రామనికి చెందిన రామాంజులు తాగిన మైకంలో ఒక బాలికపై అత్యాచార యత్నం చేశాడు. ఇంటి బయట పనులు చేసుకుంటూ ఇంట్లోకి వెళ్లిన బాలిక పై ఎదురుగా ఉన్న బాలిక ఇంట్లోకి చొరబడి బాలికను నోటిలో గుడ్డలు కుక్కి చంపలకు కొట్టి నోట్లో వస్త్రం కుక్కి బలాత్కారం చేయబోయాడు. ఆ బాలిక గట్టిగా అరవడంతో చుట్టుపక్కల ఉన్న వారు బాలిక తండ్రికి చెప్పడంతో బాలిక తండ్రి ఇంట్లోకి రావడం చూసిన ఆ వ్యక్తి పరారయ్యాడు.. పరారు కావడంతో చుట్టుపక్కల వారు నిందితుడిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీస్ స్టేషన్లో అప్ప చెప్పారు దీనిపై తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు అని ఎస్సై మక్బూల్ భాష తెలిపారు.

## రాయితీపై జింక్ పంపిణీ

- ఏఓ ఎన్.అన్వేష్కుమార్

**శింగనమల, నవంబర్ 3 ప్రభాతవార్త**

మండలానికి రెండు మెట్రిక్ టన్నుల రాయితీ జింక్ కేటాయించినట్లు ఏఓ ఎన్.అన్వేష్కుమార్ తెలిపారు. జింక్ కావాల్సిన రైతులు మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

## నూతన గృహ ప్రవేశానికి మాజీమంత్రి డాక్టర్ పల్లె,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ హాజరు



నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి పల్లె, పీవీకేకే కళాశాల చైర్మన్.

**అనంతపురం రూరల్, నవంబర్ 03 ప్రభాతవార్త**

అనంతపురం జేఎన్టీయూ సమీపంలోని ఎల్ఐసి కాలనీలో సాయిబాబా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామమోహన్ నూతన గృహ ప్రవేశానికి సోమవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిగారు, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి హాజరయ్యారు. నూతన గృహ ప్రవేశానికి హాజరైన సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా నూతన గృహంలో సత్యనారాయణ స్వామి చిత్రపటానికి అక్షింతలు వేసి స్వామిని మొక్కుకున్నారు. నూతన గృహ యజమాని రామమోహన్ కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఆయన కుమారుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా ప్రిన్సిపాల్ రామమోహన్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక గిఫ్ట్ ను అందజేశారు. నూతన గృహ ప్రవేశానికి విచ్చేసిన మాజీ మంత్రికి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కి కుటుంబ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు.

## ఆత్మనిర్భర్ భారత్పై అవగాహన



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న వ్యక్తులు

**గార్లదిన్నె నవంబర్ 03ప్రభాత వార్త**

దేశ ఆర్థికాభివృద్ధిలో స్వదేశీ ఉత్పత్తులు కీలక పాత్ర పోషిస్తాయని ప్రసంగకులు వ్యాఖ్యానించారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను ప్రజల్లో విస్తరించేందుకు మండలంలోని కల్లూరు గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు అంకాల్ రెడ్డిమాట్లాడుతూ విదేశీ ఉత్పత్తులకు బదులుగా దేశంలోనే తయారయ్యే వస్తువులను వినియోగించడం ద్వారా చిన్న, సూక్ష్మ పరిశ్రమలకు కలిసివస్తుందని చెప్పారు. ఒకల్ ఫర్ లోకల్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. స్థానిక పరిశ్రమలను ప్రోత్సహిస్తే గ్రామీణ ప్రాంతాలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, స్వయం సహాయ సంఘాలు, చిన్న వ్యాపారులు, చేతివృత్తిదారులకు మార్కెట్ లభిస్తుందని తెలిపారు. స్వదేశీ ఉత్పత్తులు నాణ్యతలో ఏ మాత్రం తగ్గవని, వినియోగదారులు అవగాహనతో కొనుగోళ్లు చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో స్వదేశీ ఉత్పత్తుల ప్రదర్శనలు, అమ్మక కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శింగనమల నియోజకవర్గమార్కెట్ యార్డ్ డైరెక్టర్ మిట్ట రాజా,బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రవి రాజు, గార్లదిన్నె బీజేపీ మండల అధ్యక్షులు చాణిక్య, గోవిందు, మారెన్న,జిలాన్ భాష,ఘన శ్యామ్, దత్తు సాయి, అజయ్ బాబు, యస్వంత్ కుమార్, విష్ణు విజయ్, తదితరులు పాల్గొన్నారు..

## రికార్డులను తనిఖీ చేసిన సిఐ

తనిఖీ చేస్తున్న దృశ్యం



**అగళి, నవంబర్ 3 ప్రభాతవార్త**

మడకశిర సిఐ రాజ్కుమార్ అగళి పోలీస్స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కేసు వివరాలను ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. సరిహద్దు మండలంలో గస్తీ నిర్వహించాలని అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై గట్టి నిఘా వేయాలన్నారు. వీరి వెంట ఎస్ఐ ప్రదీప్కుమార్, ఏఎస్ఐ శ్రీరాములు, సిబ్బంది ఉన్నారు.

## జిల్లాకు 603 టన్నుల యూరియా రాక

**అనంతపురం రూరల్, నవంబర్ 03 ప్రభాతవార్త**



స్టాక్ రిజిస్టర్ ను పరిశీలిస్తున్న ఏడీఏ జీఎం అల్తాఫ్ అలీ ఖాన్

అనంతపురం జిల్లాకు స్టిక్ కంపెనీ కి చెందిన 603 మెట్రిక్ టన్నుల యూరియా సోమవారం వచ్చిందని అందులో మార్క్ఫెడ్ కు 299.97 మెట్రిక్ టన్నులు ప్రైవేటు డీలర్లకు 161.595 మెట్రిక్ టన్నులు, శ్రీ సత్యసాయి జిల్లా కు 141.885మెట్రిక్ టన్నులు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరుగుతుందని ఏ డి ఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు.

**మహిళా ఉపాధ్యాయుల చైల్డ్ కేర్ లీవ్ పై**

## ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలి

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త**

ఎన్టిఎ (నోబుల్ టీచర్స్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులు పతకమూరి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.రవి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయుల చైల్డ్ కేర్ లీవ్పై స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే జిల్లాలోని నాన్ ప్యానెల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు పిఇటిలను నియమించాలని కోరారు. 2003 డీఎస్సీ ద్వారా నియామకాలు పొందిన ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అతి త్వరలో పాత పెన్షన్ అమలుకు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టిఎ నాయకులు సురేంద్రబాబుచ రాజేష్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారానికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్

**అనంతపురం రూరల్, నవంబర్ 03 ప్రభాతవార్త**

అనంత రూరల్ తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తహసీల్దార్ మోహన్ కు మార్ నిర్వహించగాఈకార్యక్రమానికి ఎంపీడీఓ దివాకర్,పలు శాఖల అధికారులు హాజరయ్యారు. రూరల్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు తాసిల్దార్ మోహన్ కుమార్, స్వీకరించారు.ప్రజల సమస్యలు పరిష్కారించడానికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ప్రజలు తిరుగుబాటుతోనే మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం కాకుండా చేయవచ్చు

- ఎంపిటీసీ మహబూబ్ బీ

**అనంతపురంరూరల్,నవంబర్ 03 ప్రభాతవార్త**



రుద్రంపేటలో సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

రాష్ట్రంలోని ప్రజల తిరుగుబాటుతోనే కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయకుండా నిలుపు తుందని రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్బీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ వలి పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం రుద్రం పేట పంచాయతీలో సోమవారం వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ మహబూబ్ బీ ఆధ్వర్యంలో కోటిసంతకాలప్రజఉద్యమము కార్యక్రమం నిర్వహించి, ఎంపీటీసీ పరిధిలోని చంద్రబాబు నగర్, సైపుల్ల కాలనీ లోని ఇంటింటికి పోయి ప్రజలతో మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరంకు వ్యతిరేకంగా సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి, వెంకటరాముడు, కాజా, షేక్షావలి, షాషావలి, అక్కమ్మ, జయమ్మ,ఆరిఫా, సిమ్మి పాల్గొన్నారు.

**రహీమున్నీసా జయంతి సందర్భంగా**

## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం

**అనంతపురం రూరల్, నవంబర్ 03 ప్రభాతవార్త**



రహీ మున్నీసా జయంతి సందర్భంగా ఆసుపత్రి వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం

స్వర్గీయ జి. రహీ మున్నీసా జయంతి సందర్భంగా ఆమె భర్త ఏ డి ఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్, ఆమె కుమార్తెలు జి. వుజ్మమొహతాజ్, జి.త జ్కో య, కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ జిఎం అల్తాఫ్అలీఖాన్ మాట్లాడుతూ నా భార్య స్వర్గీయ జి. రహీ మున్నిషా నవంబర్ 03 వ తేదీన జన్మించిన సందర్భంగా ప్రతి సంవత్సరం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడంజరుగుతుందని, నా భార్య గత ఐదు సంవత్సరాల క్రితం 2021 మే 15 న మృతి చెంది మా నుంచి దూరం కావడం జరిగిందని, మాకుటుంబంలో ఆమెలేనిలోటు కనబడుతుందని, ఆమె ఆత్మ సంతోషంగా ఉండాలని కోరుతూ, ఆమె జయంతి, వర్ధంతి రోజున పేద ప్రజలకు కుటుంబ సభ్యులతో అందరితో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వలన ఎంతో ఆనందం కలుగుతుందన్నారు.

## ధర్నాను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

**అనంతపురం రూరల్, నవంబర్ 03 ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పనిచేసే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, బకాయి పడిన వేతనాలు చెల్లించాలని, ఈనెల 5వ తారీఖున జిల్లా (డిపిఓ) పంచాయతీ కార్యాలయం దగ్గర, సిఐటియు ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కార్మికుల పెద్ద ఎత్తున తరలిరావాలని, ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. అనంతపురం నియోజవర్గ పంచాయతీలైన అనంతపురం రూరల్,మూడునెలలు,రుద్రంపేట రెండు నెలలు, నారాయణపురం ఒక నెల,, ఆత్మకూరు మూడు నెలలు, వజ్రకరూరు ఏడు నెలలు, ఇలా అనేకచోట్ల వేతనాలు చెల్లించకుండా కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, వేతనాలు అడుగుతే పంచాయతీలలో ఆదాయం లేదని, కార్యదర్శులు చెబుతున్నారని మండిపడ్డారు. అనేక రోజులుగా సిఐటీయు ఆధ్వర్యంలో పంచాయతీలతో సంబంధం లేకుండా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని ఆందోళన చేస్తున్న ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని, నెలనెలా వేతనలు రాకపోతే ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు, పాలు, సరుకులు పిల్లల ఫీజులు, కుటుంబ పోషణ భారం అయిందని, కావున తక్షణమే బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని, రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మాకు ఇచ్చే కనీస వేతనాలు కూడా పెంచాలని,పిఎఫ్ ,ఈఎస్ఐ ,సౌకర్యం కల్పించి సకాలంలో పనిముట్లు అందజేయాలని, ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల ఐదు జరగబోయే డిపిఓ ఆఫీస్ ధర్నాలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు అండగా ఫ్రెండ్స్ ట్రస్ట్

**తలుపుల, నవంబర్ 03, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వ్యాప్తంగా ఉన్న 25 మంది హెచ్ఐవి బాధితులకు రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు మన్సూర్ మాట్లాడుతూ హెచ్ఐవి మీకు తెలియని పొరపాటు వలన వ్యాధి సోకింది కాబట్టి అధైర్య పడకుండా మంచి పౌష్టికాహారం, మందులు తీసుకుంటూ వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని సూచిస్తూ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఎప్పుడు మీకు అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, హోమియోపతి వైద్యాధికారి లక్ష్మీనరసయ్య ,హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో మౌళిక సదుపాయాలు మెరుగుపర్చండి

**-హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్**

ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త



తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, గిరిజన గురుకుల పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు మెరుగుపర్చాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్ కోరారు. సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో ఆయన తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.మోహన్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన నీళ్లు, స్నానాల గదులు, మరుగుదొడ్లు కూడా లేవన్నారు. కొన్ని గురుకులాలు శిథిలమైన భవనాల్లో నడుస్తుండగా మరికొన్ని అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని వివరించారు. సంక్షేమ వసతిగృహాల్లో వార్డెన్లు కొందరూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడంలేదని, స్థానికంగా ఉండటంలేదని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. చలికాలం రాబోతుంది కనుక విద్యార్థులకు దుప్పట్లు, కార్పెట్లు అందించి బట్టలు, వస్తువులు భద్రపర్చుకోవడానికి ట్రంకు పెట్టెలు అందించాలని డిమాండ్ చేశారు.

# 5వ తేదీ నుండి ఉరవకొండలో కడ్లే గౌరమ్మ ఉత్సవాలు

**-ఒ.కె.పద్మానాభస్వామి ఆధ్వర్యంలో కొనసాగనున్న పూజలు, నోములు**

ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త



స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం కార్తీక పౌర్ణమి ఈనెల 5వ తేదీ బుధవారం నుండి పట్టణంలోని 13వ వార్డులో కడ్లే గౌరమ్మ అమ్మవారి నోముల ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. వేద పండితులు ఒ.కె.పద్మనాభస్వామి ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు మేళతాళాలతో మల్లేశ్వరస్వామి ఆలయం నుంచి గంగనీళ్లు తీసుకురావడం, పిండికూర విజయ్‌కుమార్ ఇంటివద్ద నుండి అమ్మవారి ఊరేగింపు నిర్వహించి ఆలయంలో కొలువుదీర్చి పూజలు నిర్వహించనున్నారు. 6వ తేదీ గురువారం అమ్మవారి పూజలు, నోములు జరుగుతాయని రాత్రి వీరాంజినేయస్వామి భక్తమండలిచే భజన కార్యక్రమం ఉంటుందన్నారు. 7వ తేదీ శుక్రవారం ఉదయం పూజలు, నోములు బృందావన కోలాటం, 8వ తేదీన శనివారం రాత్రి దీపాల హారతులను ఊరేగింపుగా తీసుకెళ్లి నీలకంఠేశ్వరస్వామి వారికి సమర్పించడం జరుగుతుందన్నారు. 9వ తేదీన ఆదివారం పూజల అనంతరం మేళతాళాలతో అమ్మవారి ప్రతిమను ట్రాక్టర్‌లో కొలువుదీర్చి మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి గవిమఠం ఆవరణంలోని బావిలో నిమజ్జనం చేయడం జరుగుతుందని వివరించారు.

# ఘనంగా శంకరేశ్వరస్వామి గుడిలో కార్తిక మాస వేడుకలు

అగళి, నవంబర్ 3 ప్రభాతవార్త



కార్తిక మాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం. కార్తిక మాసం పురస్కరించుకుని అగళి శంకరేశ్వర స్వామి ఆలయంలో పూజలు ఘంగా నిర్వహించారు. వేకువజామునుంచేపూజలు ప్రారంభించారు. స్వామిని వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరించారు. మూల విరాట్‌కు పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చెక్కెర అరటి పళ్లతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మహామంగళహారతి నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. శివుడు అనగా మంగళకరుడని శాంతిని ఇస్తాడని, శివుడు ఐశ్వర్యానికి చిహ్నామని, శివనామాన్ని జపిస్తే అన్ని మంచి జరుగుతాయని భక్తుల విశ్వాసం. శివునికి దేవాలయంలో కార్తిక దీపాలను వెలిగించారు. ఉసిరి కాయపై దీపం వెలిగిస్తే మంగళకరమని, శుభకరమని భక్తుల విశ్వాసం. మహిళలు ముఖ్యంగా దేవాలయంలోపల, బయట కార్తిక దీపాలను వెలిగించారు. దీపాలకు బియ్యం పోసి దానిపైన దీపం పెట్టి నెయ్యి దీపాలను వెలిగించారు. దీపాలకు కుంకుమ, పసుపు, పూలతో పూజలు నిర్వహించారు.

**అన్న ప్రసాద వితరణ :** శంకరేశ్వరస్వామి చాలా మహిమకలవాడని కార్తిక మాసంలో శివునికి కార్తిక దీపాలు వెలిగిస్తే అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం. శివునికి అభిషేకాలు నిర్వహజంచిన అనంతరం గుప్తా కళాశాల విద్యార్థులతోపాటు ఇతరులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెజిఐ గుప్తా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ట్రస్ట్ సభ్యులు హాజరయ్యారు.

# శివాలయాల్లో కార్తిక మాస పూజలు

రామగిరి, నవంబర్ 3 ప్రభాతవార్త



కార్తిక మాసం రెండవ సోమవారం సందర్భంగా శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేరూరులోని భోగేశ్వర ఆలయం, కలకంఠేశ్వర ఆలయం, రామగిరి సమీపంలోని వీరన్న గుట్ట, కోన మల్లేశ్వర ఆలయం, నసనకోట, కుంటిమద్ది తదితర గ్రామాలలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామివారికి పలు దేవాలయాలలో ఆకుపూజ నిర్వహించి పూజలు చేయించారు. మహిళలు ఆలయంలో కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల్లో తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# యోగి వేమన విగ్రహానికి టీడీపీ నేత వెంకట్ రెడ్డి లక్ష సాయం

**నూతన విగ్రహ స్థాపన వద్ద నాయకులకు నగదు అందజేసిన దాత**

గోరంట్ల నవంబర్ 03 ప్రభాతవార్త



లక్ష సాయాన్ని అందజేస్తున్న దాత వెంకటరెడ్డి

గోరంట్ల మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న యోగి వేమారెడ్డి విగ్రహ ఏర్పాటు కు తమ వంతు బాధ్యతగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డి లక్ష విరాళాన్ని సోమవారం సంఘం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా వేమారెడ్డి విగ్రహ ఏర్పాటు జరుగుతున్న స్థలం వద్ద మండల రెడ్డి సంఘం నాయకుల సమక్షంలో దాత వెంకటరెడ్డి తన లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అశ్వత్ రెడ్డి , చింతా రామచంద్రారెడ్డి, గట్టు చంద్రశేఖర్ రెడ్డి, గుంతపల్లి నర్సి రెడ్డి, కక్కల రఘునాథ్ రెడ్డి, డీలర్ హరీష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజారెడ్డి, కమ్మవారిపల్లి అరుణ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ల్యాబ్ రామకృష్ణారెడ్డి, గుంటిపల్లి రంగారెడ్డి, అంజన్ రెడ్డి, అంగడి నారాయణరెడ్డి, సుధాకర్ రెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అటెండెన్స్ కోసమే వచ్చే ఆఫీసర్ మాకొద్దు

**కమ్మవారిపల్లి పంచాయతీ కార్యదర్శిపై ఎంపీడీవోకు గ్రామస్తులు ఫిర్యాదు.**

గోరంట్ల నవంబర్ 3 ప్రభాతవార్త



ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు.

మా ఊరి పంచాయతీ కార్యదర్శి ఉదయమే వస్తాడు అటెన్స్ వేస్తాడు ఆపై ప్రజలకు కనిపించకుండా పోతాడని గ్రామస్తులు సోమవారం మండల ఎంపీడీవో కమలా బాయ్‌కి లిఖితపూర్వక ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాలకృష్ణ, మీసాల శ్రీనివాసులు, నరసింహారెడ్డి, లక్ష్మీనారాయణ, పవన్ కుమార్ తదితరులు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆమెకు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్మవారి పల్లి పంచాయతీ కార్యదర్శి ఫరూక్ దాదాపు గత నెల రోజులుగా ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఏదైనా ఆర్తి అవసరం కోసం ఫోన్ చేసిన స్పందించడం లేదని ఆయన ప్రవర్తన వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ఆయన స్థానంలో మరో కార్యదర్శిని నియమించాలని ఫిర్యాదులు కోరినట్లు తెలిపారు.

**ఎంపీడీవో స్పందన :** మండలంలోని కోటకమ్మవారిపల్లి పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్తులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఎంపీడీవోను వివరణ కోరగా గ్రామస్తులు ఫిర్యాదు ఇచ్చినమాటనిజమేనని మంగళవారం ఈ సంఘటనపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం -తహశీల్దారు శ్రీధర్

గుడిబండ నవంబర్ 3 ప్రభాతవార్త



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని తహశీల్దారు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు శ్రీధర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో అందించారని వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు కళ్యాణ్ చక్రవర్తి, భూ రీసర్వే డిప్యూటీ తహశీల్దారు రామ్ భూపాల్ రెడ్డి, విఆర్ఓ లు త్యాగరాజు రామప్ప, తిప్పేస్వామి, మల్లికార్జున, ఫయాజ్ ప్రమీల, రాధామణి, శివమ్మ, దీపారాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం శాస్త్రీయ మార్గము

పుట్టపర్తి రూరల్ నవంబర్ 03 ప్రభాతవార్త :

సత్యసాయి సేవా సంస్థలు విద్యావిభాగం ఆధ్వర్యంలో మానవుని రోజువారి కార్యక్రమాల్లో సాంకేతికత ఏవిధంగా ప్రతిబింబిస్తుందో తెలియపరుస్తూ సనాతన ధర్మం శాస్త్రీయ దృపథము..అనే ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్లోని 25 జిల్లాల నుండి 150 మంది బాలవికాస్ గురువుల మార్గదర్శకత్వంతో 250 మంది విద్యార్థులు 170 సృజనాత్మక ఆవిష్కరణలను ప్రదర్శించారు. తెలియజేస్తూశ్రీ సత్యసాయి సేవా సంస్థలు విద్యావిభాగం ఆధ్వర్యంలో సనాతన ధర్మం శాస్త్రీయ దృక్పథం అనే సాంకేతిక ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన ద్వారా సైన్స్ మరియు ఆధ్యాత్మికత రెండు ఒకటే అని తెలిపే విధంగా ఈ ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సోమ మరియు మంగళవారాలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సర్వీస్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, స్టేట్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ మధుసూదన్ రావు, బాల్య వికాస్ గురువులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ, మధ్య తరహా వస్త్ర పరిశ్రమలకు ప్రోత్సాహకాలు

పుట్టపర్తి (కలెక్టరేట్) నవంబర్ 03, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా నందు గల ఔత్సాహిక వస్త్ర పరిశ్రమ (టెక్స్ టైల్స్) పారిశ్రామికవేత్తలు భారీ, మధ్యతరహా వస్త్రపరిశ్రమలను ఏర్పాటు చేయుటకు చేయూత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించినట్లు సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ తరహా పరిశ్రమల ఏర్పాటు కొరకు భూములు కావలను కునే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ నెల నవంబర్ 07 తేదీన ఇండస్ట్రియల్ పార్క్, గుడిపల్లె నను నిర్వహించ బోయే రోడ్ షోకు హాజరు కావాలని కోరారు. తదుపరి విషయాల కొరకు ఏపీఐఐసీ, జోనల్ మేనేజర్ ఫోన్ 9154219850 కు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఫోన్ 9848611165కు సంప్రదించవలసినదిగా కోరారు.

# నేడు జిల్లా కలెక్టర్ హేమావతి రాక

**ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలతో కలిసి వక్క మార్కెట్ స్థల పరిశీలన**

అమరాపురం నవంబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని శైవ క్షేత్రమైన హేమావతి గ్రామంలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి దర్శనం కోసం సత్య సాయిజిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మంగళవారంవిచ్చేస్తున్నట్లు మండల టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యకుడు గణేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, కృష్ణమూర్తి, కో కన్వీనర్ మంజు తారక్ లు తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేఎంఎస్ రాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు విచ్చేస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హేమావతిని స్థానిక ఎమ్మెల్యే దత్తత తీసుకోవడం ద్వారా అభివృద్ధిపై టూరిజం గెస్ట్ హౌస్ నందు ముఖ్య అధికారులతో జిల్లాస్థాయి నియోజకవర్గ మండల స్థాయి అధికారుల తో ప్రణాళిక పై స్థానిక ప్రజాప్రతినిధులు సమక్షంలో కలెక్టర్ ,ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు చర్చించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం కాచికుంట , ఉదుగూరు గ్రామాల మధ్యలో ఏర్పాటు చేసే వక్క మార్కెట్ స్థల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున మండల స్థాయి అధికారులు మరియు ప్రజలు, తెలుగుదేశం, జనసేన, బిజెపి, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండలంలో ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు ,డీలర్ సంఘం, పంచాయతీ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జీలు బూత్ ఇన్చార్జీలు , యానిమేటర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్ అధ్యక్షులు రామచంద్రప్ప, బూత్ ఇన్చార్జ్లు శ్రీనివాస్ యాదవ్, తదితరులు కోరారు.

# టూ టౌన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరణ

ధర్మవరంటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త



బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకటరాముడు

ఇంతకుముందు ధర్మవరం ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన వెంకట రాముడు బదిలీపై టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు పూలమాలలతో స్వాగతం పలికారు. ప్రజా భద్రత, నేర నియంత్రణ, ఎక్కడా గొడవలు, దోపిడీలు, ప్రజల్లో శాంతిభద్రత, పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తానని ఎస్ఐ వెంకట రాముడు తెలిపారు.

# బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

పుట్టపర్తి, నవంబర్ 03, ప్రభాతవార్త



ఫిర్యాదు దారలతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లాపోలీస్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్)" కార్యక్రమం జిల్లాఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 72, అర్జీలను స్వీకరించారు. ఎస్పీ అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగాపరిశీలించారు. కుటుంబ కలహాలు, మోసాలు, భూఆస్థి వివాదాలు, నకిలీపత్రాలు, ఆర్థికలావాదేవీలు, ఇతరసమస్యలపై ఫిర్యాదుదారులు ఎస్పీకి విన్నవించుకున్నారు. వారిసమస్యలనువిని సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. బాధితుల యొక్క సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా 72, ఫిర్యాదులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఎస్పీతోపాటు, ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్‌రెడ్డి, సీఐలు ఇస్మాయిల్, లక్ష్మీకాంత్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# 5 న ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

అమరాపురం నవంబర్ 3 ప్రభాతవార్త



వైకాపా ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు

మండల కేంద్రమైన అమరాపురం నందు ఈనెల 5వ తేదీన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వైఎస్ఆర్సిపినియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల తోరాష్ట్ర ఎస్సీ విభాగం పిలుపు మెరకు సత్యసాయి జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్, నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప నాయకత్వంలో బుధవారం ఉదయం 10 గంటలకు అమరాపురం పట్టణం నందు ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం వెంటనే ఆపాలని నిరసన తెలియజేస్తూ, కోటి సంతకాలు సేకరించడం జరుగుతుంది. కాబట్టి నియోజకవర్గం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీ లు, రాష్ట్ర, జిల్లా అనుబంధ కమిటీ సభ్యులు ఎస్సీ సంఘం అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు కౌన్సిలర్లు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ లు హాజరై ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# స్మశనవాటికలకు స్థలాలు కేటాయించండి

బత్తలపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త



తహసీల్దార్ స్వర్ణల తకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నేతలు

గ్రామీణ ప్రాంతాల్లో స్మశాన వాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సోమవారం బత్తలపల్లి తహసీల్దార్ కార్యాలయం దగ్గర స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి, తహసీల్దార్ స్వర్ణలతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ మండల కేంద్రమైన బత్తలపల్లిలోనూ, మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో స్మశన వాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బత్తలపల్లిలో ఇప్పుడు ఉన్నటువంటి స్మన వాటిక కొద్దిగా ఆర్‌డ్వి స్థలం కాగా, మరికొంత అన్యాక్రాంతం కావడంతో రోడ్డులోనే మృతదేహాలను పూడ్చేటువంటి పరిస్థితి నెలకొందన్నారు. జనాభా ప్రాతిపదికన స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని. అదేవిధంగా మండలంలో చాలా గ్రామాల్లో స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా స్మశాన వాటికలకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కమతం కాటమయ్య, సీపీఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, సహాయ కార్యదర్శి గుండాల ఓబిలేసు, గోగుల సన్నపెద్దన్న, దర్మవరం పట్టణ కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి రమణ. మండల కార్యవర్గసభ్యులు ఓబిలేశు, బత్తల నాగభూషణ, నారాయణ, జయమ్మ, స్వరప్ప, గంగాధర్. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సమస్యల పరిష్కారంకై 7న ధర్నా

ధర్మవరంటౌన్, నవంబరు 3 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న చేనేత కార్మికసంఘంనాయకులు

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7న వృట్టవర్తిలోని హ్యాండ్లూమ్ కార్యాలయం వద్ద ధర్నా చేవడుతున్నామని ఈ ధర్నాను విజయవంతం చేయాలని చేనేత కార్మికసంఘం జిల్లానాయకులు ఎస్ హెచ్ భాష పిలుపు నిచ్చారు. స్థానిక సీపీఎంకార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసినవిలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...వ్యవసాయం తరువాత ప్రధానమైన వృత్తి చేనేతపరిశ్రమఅని, ఈపరిశ్రమపై అన్నివర్గాల ప్రజలు ఆధారపడీజీవిస్తున్నారన్నారు. చేనేతపరిశ్రమ తీవ్రసంక్షోభంలో ఉండటంతో ఎంతో మందికార్మికులు ఆకలిచావులు, ఆత్మహత్యలకు బలవుతున్నారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేనేతపై జీఎస్టీ వేయడంతో చేనేత రంగం మరింత సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. బడ్జెట్లో చేనేత పరిశ్రమకు అనుకున్నంత కేటాయింపులు లేవన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు అమలు జరగలేదన్నారు. ప్రతి చేనేత కార్మికునికి, ఉపవృత్తుల వారికి రూ.25వేలు ఇవ్వాలని, త్రిఫ్ట్ ఫండ్ కింద చేనేత కార్మికులకు ఇవ్వాల్సిన రూ.27కోట్లు వెంటనే విడుదలచేయాలని డిమాండ్ చేశారు. ఇళ్లు లేని కార్మికులకు మూడు సెంట్ల స్థలంలో మగ్గంషెడ్ తో కూడిన ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, చేనేతపై జీఎస్టీని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు గుంపు హరికుమార్, ఖాదర్ బాషా, జంగమన్న పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

కంబదూరు ,నవంబర్ 3 ప్రభాతవార్త

డివిజన్ స్థాయి క్రీడ పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన కంబదూరు విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు అమర్నాథ్, ఉపాధ్యాయులు అభినందించారు. కళ్యాణదుర్గం మండలం ఆవుల దొట్లలో సోమవారం జరిగిన డివిజనల్ స్థాయి క్రీడా పోటీల్లో కంబదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు యోగ, జావెలిన్ త్రో, హైజంప్ వంటి విభాగాలలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లో కూడ సమానంగా రాణించాలన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# రైతులు మార్కెట్ యార్డు సదుపాయాలను వినియోగించుకోవాలి

**పుట్టపర్తి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పూల శివప్రసాద్**



ధాన్యాన్ని పరిశీలిస్తూ రైతులతో మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ ఛైర్మన్

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము)నవంబర్ 3 ప్రభాతవార్త:

కొత్తచెరువు తేరు వద్ద రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యాన్ని సోమవారం పుట్టపర్తి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పూల శివప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్లపై ధాన్యం ఆరబోసే సమయంలో వాహనాలు తిరుగుతుండటంతో రైతులు ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అలాగే ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం కొత్తచెరువు మార్కెట్ యార్డులో ధాన్యాన్ని నిల్వ ఉంచుకునేందుకు మరియు ఆరబోసుకోవడానికి ఉచిత సదుపాయాలు కల్పించామని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. యార్డులో ధాన్యం నిల్వ ఉంచుకుంటే అది మరింత సురక్షితమని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే మన కూటమి ప్రభుత్వ పరమావధి అని, రైతులు సుఖసంతోషాలతో ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని శివప్రసాద్ అన్నారు. భవిష్యత్తులో రైతుల కోసం వసతి సౌకర్యాలు, జీవాల కోసం నీటి తొట్టెలు వంటి మరిన్ని సదుపాయాలను మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి హనుమంతు నాయక్, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులకు ఉచిత ఐఐటి, నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్‌కు సువర్ణావకాశం

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) నవంబర్ 3 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల పూర్వ విద్యార్థులకు ప్రభుత్వం సువర్ణావకాశం కల్పించింది. ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కావాలనుకునే విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఏ సంవత్సరంలోనైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదివి ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశానికి అర్హులు. అర్హులైన విద్యార్థులకు విజయవాడలోని డా. బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్‌తో పాటు భోజన సదుపాయం కూడా పూర్తిగా ఉచితంగా కల్పించబడుతుంది. ఈ సందర్భంగా జిల్లా సమన్వయాధికారి కె. జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. కోచింగ్ పొందాలనుకునే విద్యార్థులు డైరెక్ట్‌గా జిల్లా సమన్వయాధికారిని సంప్రదించవచ్చు లేదా మొబైల్ నంబర్ 9949354106 ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశం ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని ఆమె తెలిపారు.

# వచ్చామా..సంతకాలు చేశామా.. వెళ్ళామా..!!

**పీజీఆర్ఎస్ పై అధికారుల అదే నిర్లక్ష్యం....**

**ఇష్టమొచ్చిన సమయానికి వస్తున్న మరి కొంత మంది**



గుంతకల్లు,అక్టోబర్ 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) పై అధికారులు నిర్లక్ష్యం వీడడం లేదు. వచ్చామా..సంతకాలు చేశామా..వెళ్ళామా అన్న పద్దతిలో కొంతమంది వ్యవహరిస్తున్నారు. మరి కొంతమంది అయితే ఇష్టమొచ్చిన సమయానికి తూతూ మంత్రంగా హాజరై రిజిస్టర్ లో సంతకాలు చేసి వెళ్లిపోతున్నారు. ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే పీజీఆర్ఎస్ లో సుమారు 20 శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉంది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట దాకా అందుబాటులో ఉండి ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి. విద్యుత్ శాఖ ఏఈ ప్రసన్నకుమార్ తీరిగ్గా 11:30 కు హాజరు కాగా, మండల వ్యవసాయ అధికారిని లీనా వసుంధర కూడా 11:20కి హాజరు కావడం నిర్లక్ష్యానికి నిదర్శనం. మరి కొంతమంది హాజరు కాలేదు. అధికారులు సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు తమ సమస్యలు విన్నవించుకోవడానికి కార్యాలయానికి వచ్చే సమయానికి సగం మందికి పైగా అధికారులు అందుబాటులో ఉండడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి పీజీఆర్ఎస్ పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# శివారు కాలనీల్లో రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలి

గుంతకల్లు,అక్టోబర్ 3, ప్రభాతవార్త

పట్టణ శివారు కాలనీల్లో రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలని బీజేపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ రమాదేవికి వినతి పత్రం అందజేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ మాట్లాడుతూ శివారు కాలనీలైన ధోనిముక్కల, కొనకొండ్ల గేటు వద్ద ఆర్డిటి బిల్డింగులు, తిమ్మనచర్ల రైల్వే స్టేషన్ వెనకవైపు శాంతినగర్, ఆలూరు రోడ్డు విద్యుత్ కార్యాలయం వద్ద, మోదినా బాదు, నాయి బ్రాహ్మణ కాలనీ, గుత్తి రోడ్డు కొత్తచెరువు తదితర ప్రాంతాలలో రేషన్ దుకాణాలు లేనందున ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కిలోమీటర్ దూరం వెళ్లి సరుకులు తెచ్చుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే దుకాణాల్లో సరుకుల వివరాలు, ధరల పట్టిక ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట రాఘవ, మునిరాజు, నారాయణరెడ్డి, శివశంకర్, లక్ష్మి, బండారి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ

కంబదూరు ,నవంబర్ 3 ప్రభాతవార్త



విద్యార్థులతో మాట్లాడుతున్న మండల విద్యాధికారి ఉమాపతి

కంబదూరు మండలంలోని అచ్చంపల్లి, కురాకులపల్లి, రాళ్లపల్లి ఇతర ఎంపీపీ పాఠశాలలను మండల విద్యాధికారి ఉమాపతి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులతో పాటు పిల్లల హాజరను ఆయన పరిశీలించారు. పాఠ్యాంశాల బోధనలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బడి మానేయకుండా హాజరుశాతం పెంచేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి కూడా చిన్న వయసు నుంచే చదువుపై దృష్టి సారించాలని తెలియజేశారు. ఆయన వెంట సీఆర్పీ రాజు తదితరులు ఉన్నారు.

# యువతి కనపడుట లేదు

బెలుగుప్ప, నవంబర్ 3 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో బూదివర్తి గ్రామానికి చెందిన యువతి కనపడటం లేదని తల్లి ఉమ బెలుగుప్ప పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. 1-11-2025తేదీన రాత్రి పడుకున్నప్పుడు ఉదయం (2-11-2025)న 5 గంటలకు చూస్తే కనపడలేదని, వెంటనే చుట్టుపక్కల, బంధువులు ఇళ్లల్లో వెతికి చూసినా కనపడకపోవడంతో ఎస్ఐ శివకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

09ATP27_09ATP27.qxd 03-11-2025 PM 10:50 Page 1



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వాగత, వీడ్కోలు కార్యక్రమం

**-ఆట పాటలతో ఎంజాయ్ చేసిన విద్యార్థినీ విద్యార్థులు**
**-సౌకర్యాలు వినియోగించుకొని బాగా చదువుకోవాలన్న ప్రిన్సిపాల్**

ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన స్వాగత, వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల స్వాగతం, వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థినీ విద్యార్థులు కళాశాలలో ఉన్న ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, స్పోర్ట్స్, గేమ్స్, కల్చరల్ యాక్టివిటీస్, లైబ్రరీను సక్రమంగా వినియోగించుకొని రాణించాలన్నారు. అధ్యాపకులు చెప్పే విషయాలను శ్రద్ధగా విని తెలియని విషయాలను అడిగి తెలుసుకోవాలన్నారు. తృతీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు బాగారాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఆల్ది బెస్ట్ చెప్పారు. కాగా విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిరాజ్ అలిఖాన్, సుధాకర్, వెంకటేశులు, పరమేష్, నారాయణస్వామి, రాజశేఖర్, సీతారామగుప్త, ప్రభాకర్, నాగేంద్రరెడ్డి, రామాంజినేయులు, రాజేష్, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.


డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

# ఉరవకొండలో పార్కు, పెన్నహోబిళంలో జూ పార్కు ఏర్పాటు చేయండి

**-పీజీఆర్ఎస్‌లో తహశీల్దార్‌కు విన్నవించిన ఎంపీటీసీ సభ్యులు జి.వన్నూరుసాబ్**

ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త


తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్

పిల్లలు, పెద్దలు సరదాగా సేదతీరడానికి ఉరవకొండ పట్టణంలో పార్కును, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతమైన పెన్నహోబిళంలో జూ పార్కును ఏర్పాటు చేయాలని ఉరవకొండ పట్టణ ఎంపీటీసీ సభ్యుడు జి.వన్నూరుసాబ్ కోరారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన వివిధ సమస్యలపై తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషాకు వినతిపత్రం అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు జి.వన్నూరుసాబ్ మాట్లాడుతూ ఉరవకొండపట్టణంలో ప్రధానరహదారికి ఇరువైపులా ఆర్అండ్ బీ శాఖ నిర్మించిన మురుగు కాలువ నిండిపోయి దుర్వాసన వస్తోందని దాన్ని వెంటనే శుభ్రం చేయించాలన్నారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటలకు పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# వైభవంగా దేవాలయ ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్టాపన

అమరాపురం నవంబర్ 3 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలోని రొళ్ల మండలం తిరుమలదేవరపల్లిలో శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం ప్రారంభోత్సవం మరియు విగ్రహం ప్రతిష్టపానం, ధ్వజస్థంభం ప్రతిస్థాపన కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ హనుమంతస్వామీజీ,శ్రీ సంజయకుమార నంద స్వామీజీ, అమరాపురం మండలం వైకాపా సీనియర్ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షులుహలుకురుకాంతరాజు, సి సి గిరి సర్పంచ్ యంజారేగౌడ,బిజీ హళ్లి సర్పంచ్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్వామి పూజ కార్యక్రమం లో పాల్గొని, స్వామి వారి ఆశీస్సులు తీసుకొని, ప్రసాదం స్వీకరించి, దేవుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా హలుకూరు కాంతరాజు మాట్లాడుతూ స్వామివారి సేవల ద్వారా గ్రామంలో ప్రశాంతత నెలకొంటుందన్నారు

# భక్తిశ్రద్ధలతో శ్రీ భోగేశ్వర స్వామి జీర్ణోద్ధారణ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

## వేలాదిగా తరలివచ్చిన భక్తులు

తాడిమర్రి నవంబర్ 3 (ప్రభాతవార్త)


ప్రత్యేక అలంకరణలో భోగేశ్వర స్వామి

మండల పరిధిలోని పిన్నదరి గ్రామంలో గత మూడు రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ భోగేశ్వర స్వామి జీర్ణోద్ధారణ, మరియు కుంభాభిషేకం, ధ్వజస్తంభం ప్రతిష్ట వేడుకలు అంగరంగ వైభవంగా ముగిసాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఉదయం 4:30 ని:లకు బ్రహ్మ ముహూర్తములో పురోహితుల వేదమంత్రాల నడుమ స్వామివారి విగ్రహానికి ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఆలయం ముందు ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించి కళాసాన్నిద్య హోమములు కలశాభిషేకం కుంబాభిషేకాలను నిర్వహించారు. అనంతరం శివపార్వతులకు కళ్యాణ మహోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి సన్నిధిలో కార్తీకదీపాలువెలిగించి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భోగేశ్వర స్వామి ఉత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున రైతు సంబరాలు ( రాతి దూలం లాగుడు పోటీలు) నిర్వహించి గెలుపొందిన కోడేగిత్తలకు తగిన బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన తోపుదుర్తి చెన్నప్ప కు చెందిన కోడెలకు 50 వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో గార్లదిన్నె రామాంజనేయులు ( ఒంగోలు) 40 వేల రూపాయలు, తృతీయ స్థానంలో సిద్దేశ్వర రెడ్డి బళ్లారి 30 వేల రూపాయలు గ్రామస్తులు బహుమతులు అందజేశారు.


రాతిదూలం పోటీలు నిర్వహించిన గ్రామస్తులు

# వైసిపి జయరాం రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

కనేకల్లు నవంబర్ 03 ప్రభాతవార్త


జయరామ్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ శివరాం రెడ్డి

కణేకల్ మండల కేంద్రంలోనీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలేకుర్తి జయరాంరెడ్డి హార్ట్ ఆపరేషన్ చేయించుకొన్న సందర్బంగా సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకొన్న వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ కొనకొండ్లశివరామిరెడ్డి జయరాం రెడ్డిని పలకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ సూచించిన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోని త్వరగా కోలుకోవాలని పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని ఎమ్మెల్సీ శివరాంరెడ్డి జయరాం రెడ్డికి తెలియజేసారుఈ కార్యక్రమంలో కనేకల్ మండల వైఎస్ఆర్సిపి నాయకులు హనుమాపురం తిమ్మప్ప చౌదరి ఆర్కే బద్రీనాథ్ విజయ భాస్కర్ రెడ్డి అబ్దుల్ రాఫ్ మారెప్ప చిక్కన్న చిన్న శర్మాస్ పాల్గొన్నారు

# గరుడాపురంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహణ

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 3 ప్రభాతవార్త


సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ బృందం

కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని గరుడాపురం గ్రామంలో వివేకానంద కళాశాల విద్యార్థులఎన్ఎస్ఎస్ బృందం ఆధ్వర్యంలో మూడవరోజు గ్రామ సర్పంచ్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ శివాలయం పరిసరాల్లో తోపాటు ప్రాథమిక పాఠశాలలో మొక్కలను నాటారు. ముఖ్య అతిథి గా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పచ్చదనం పరిశుభ్రత తోనే ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలిపారు పర్యావరణ పరిరక్షణ అనే ఉద్దేశంతోనే ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆమెతోపాటు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ కాలనీ వీధుల్లో అక్షరాస్యత పై ర్యాలీ

**ఆదర్శ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ క్యాంపు.**



వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు.

గోరంట్ల నవంబర్ 3 ప్రభాతవార్త

స్థానిక ఎస్పీబీఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 స్పెషల్ క్యాంప్ ప్రత్యేక శిబిరం 3 వ రోజులో భాగంగా ప్రిన్సిపాల్ పర్యవేక్షణ లో అక్షరాస్యతపై రాజీ కాలనీ వీధుల గుండా ర్యాలీ నిర్వహించి కాలనీ వాసులకు అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్చాలి, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి, అందరికీ విద్య అనే నినాదాలతో ర్యాలీ నిరహించడం జరిగింది. విద్య పై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఒ రఘునాథ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల అధ్యాపకులు రాజీవ్ కాలనీ పాఠశాల ఉపాధ్యాయులు మరియు కళాశాల అధ్యాపకులు బాల మోహన్, శ్వేతా, ధనమ్మ నూరిన్ తదితరులు పాల్గొన్నారు

# గౌని వారిపల్లి వాసి ఆత్మహత్యాయత్నం

గోరంట్ల నవంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని గౌని వారి పల్లి గ్రామానికి చెందిన అంజనప్ప కుమారుడు ఆంజనేయులు సోమవారం క్రిమిసంహారకమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గౌని వారిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. క్షతగాత్రుని హుటా హుటిన గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం తరలించారు. ఈ సంఘటనపై గోరంట్ల పోలీసులు విచారణ జరుపుతున్నారు. వాస్తవ విషయాలు తెలియాల్సి ఉంది.

# నదిలో కొట్టుకు పోతున్న ఇద్దరి వ్యక్తుల్ని కాపాడిన గ్రామస్తులు



బ్రహ్మ సముద్రం నవంబర్ 3 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని వేపుల పర్తి గ్రామము దగ్గర వేదావతి నదిలో రాయదుర్గం నుండి వేపులపర్తి గ్రామానికి వస్తున్న వంశీ.శ్రీనివాసులు నదిని దాటుతుండగానీటి ప్రవాహానికి బైక్ తో సహ నీటిలో కొట్టుకొని పోతుండగా వారిని గ్రామస్తులు సురక్షితంగా త్రాడు సహాయంతో బైక్ తో సహ ఇద్దరు వ్యక్తులను రక్షించారు.

# సవితమ్మ సూచనతో 24 గంటల్లో సిమెంట్ రోడ్డు

**రాజీవ్ కాలనీలో సిమెంటు రోడ్డుకు భూమి పూజ**

గోరంట్ల నవంబర్ 03 ప్రభాతవార్త


భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల పట్టణం లోని రాజీవ్ కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్ చేతులు మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు హస్తకళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఇందులో భాగంగా మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలకు మంత్రి సవితమ్మ రాజీవ్ కాలనీ కి విచ్చేసిన సందర్భంలో స్థానిక పరిస్థితులను గమనించి 24 గంటల్లోనే సిమెంట్ రోడ్డు శాంక్షన్ చేసి పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. స్థానిక పంచాయతీ రూ, 2.50 లక్షల నిధులతో రోడ్డు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ నరేష్,ఉత్తమ రెడ్డి, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, జయరాం,పసుపులేటి శ్రీనివాసులు, జనసేన పాగుతోట వెంకటేష్, చిలమత్తూరి వెంకటేష్, మునిస్వామి, గుమ్మయ్య గారి పల్లి ప్రకాష్, సుబ్బరాయుడు, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిమి సంహారక మందుల సరఫరాకు టెండర్లు ఆహ్వానం

**జిల్లా పట్టు పరిశ్రమ అధికారి ఎస్ శోభారాణి**

పుట్టపర్తి(కల్చరల్) నవంబర్,3, ప్రభాతవార్త

జిల్లాలోని పట్టు రైతులకు నాణ్యమైన క్రిమి సంహారక మందుల సరఫరా కొరకు ఆసక్తిగల వారి నుండి షీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పట్టు పరిశ్రమ అధికారి ఎస్.శోభారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నాణ్యమైన క్రిమిసంహారక మందులు జిల్లావ్యాప్తంగా వివిధ విభాగాలకు సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. టెండర్లు దాఖలు ప్రక్రియలో నియమ నిబంధనలు వర్తిస్తాయని అన్నారు. టెండర్లు దాఖలుకు సోమవారం నుండి ఈ నెల 13 చివరి తేదీ సాయంత్రం 5.00 గంటలలోగా జాయింట్ డైరెక్టర్, జిల్లా పరిశ్రమల అధికారి కార్యాలయం, మామిళ్ళకుంట క్రాస్, రైల్వే స్టేషన్ వద్ద పుట్టపర్తి కార్యాలయంలో చివరి తేదీలోగా కార్యాలయ పని వేళల్లో అందజేయాలన్నారు. ఈనెల 15న కమిటీ ఆధ్వర్యంలో టెండర్లను తెరవడం జరుగుతుందని తెలిపారు. ఏవైనా ఇతర వివరాలకు జిల్లా పట్టు పరిశ్రమ అధికారి వారి కార్యాలయంలో సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖురాష్ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ధర్మవరం విద్యార్థినిల ఎంపిక


ఖురాష్ ఎస్ జీ ఎఫ్ జిల్లాస్థాయి పోటీలలో ఎంపికైన జీవీ-ఈజడ్పీ బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థులు

ధర్మవరంటౌన్, నవంబరు 3 ప్రభాతవార్త

అనంతపురంలో శనివారం నిర్వహించిన ఖురాష్ ఎస్ జీ ఎఫ్ జిల్లాస్థాయి పోటీలలో ధర్మవరం విద్యార్థినిలు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల హెచ్ఎం సుమన పేర్కొన్నారు. ధర్మవరం లోని జీవీఈజడ్పీ బాలికల ఉన్నతపాఠశాలలో 8వతరగతి చదువుతున్న సింధు మైనస్ 32 కేజీల విభాగంలో ప్రథమ స్థానం సాదించి రాష్ట్రస్థాయి పోటీలకుఎంపికైందన్నారు.అదేవిధంగా 9వతరగతికి చెందిన అఖిల, సుష్మీత, ప్రణీత, తన్మయి, 8వతరగతికి చెందిన ప్రణవిలు రెండవస్థానంలో నిలిచారన్నారు. వీరు ఈనెల 7,8 తేదీలలో అనంతపురం ఇండోర్ స్టేడియంలో జరిగే ఖురాష్ రాష్ట్రఎస్ జీ ఎఫ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. దీంతో ఎంపికైన విద్యార్థినిలను సోమవారం పాఠశాలలో పాఠశాల హెచ్ఎం సుమన, పీఈటీలు స్వరూప,సరళ, కోచ్ ఇనాయత్ బాషా, నవ్యశ్రీ లు అభినందించారు. చదువుతోపాటు, క్రీడలలో కూడా రాణించి రాష్ట్రస్థాయిలో రాణించడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలి

ధర్మవరంటౌన్, నవంబరు 3 ప్రభాతవార్త


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్

బారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు జీఎంశేఖర్ పిలుపు నిచ్చారు. స్థానిక మారుతీ రాఘవేంద్రస్వామి కల్యాణమండపంలో రాష్ట్ర పార్టీపిలుపు మేరకు మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనతో మండల ప్రవాస్ యోజనలో భాగంగా ధర్మవరం అర్బన్ ప్రవాస్ యోజన పట్టణఅధ్యక్షులు జింకాచంద్రశేఖర్ అధ్యక్షత సమావేశాన్ని ఏర్పాటుచేశారు.ఈ సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ ముఖ్యఅతిదిగా హాజరై మాట్లాడారు... ధర్మవరం పట్టణ పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు అదేవిధంగా వివిద మోర్చాల కమిటీలు పూర్తీ చేయాలన్నారు. బీజేపీ ఒక సిద్దాంతం కలిగిన పార్టీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడపకు చేరేవిధంగా ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ అధికారం చేపట్టి 12 సంవత్సరాలవుతున్న ఇంతవరకు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా కేంద్రంలో మోడీ పరిపాలన చేస్తున్నారన్నారు. రాబోవు.ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబుళేశు, జిల్లాకార్యదర్శి దోలారాజారెడ్డి, నాయకులు పోతులసురేశ్, గుండాపుల్లయ్య, జింకా ప్రవీణ్, చంద్రమోళి, నబీరసూల్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి పై దాడిని ఖండించిన APJF జర్నలిస్టులు

సోమందేపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త


డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న పాత్రికేయులు

మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో విలేకరి దాడిపై సోమవారం వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కు ఏపీ జె ఎఫ్ జర్నలిస్ట్ నాయకులు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని. పరిగి మండలానికి చెందిన ప్రజాశక్తి విలేకర్ హరిప్రసాద్ పై టీచర్లు దాడి చేయడానికి నిరసిస్తూ ఏపీజేఎఫ్ యూనియన్ ,జర్నలిస్టులు ఖండించారు. విధి నిర్వహణలో భాగంగా విలేకరి హరి ప్రసాదు పరిగి మండలంలోని నరసాపురం గ్రామానికి వెళ్లి విద్యార్థులని ఎండలో కూర్చోబెట్టిన విషయాన్ని గమనించి ఫోటో తీయడం జరిగింది, టీచర్లు విద్యార్థులే ఎండలో కూర్చోబెట్టి టీచర్లు మాత్రం అంగన్వాడీ సెంటర్లోకి వెళ్లి సేద తీరుతున్నారు. ఫోటో తీసిన విలేకరిని ఫోటో డిలీట్ చేయాలని బెదిరింపులకు పాల్పడి ఎంతసేపటికి ఫోటో డిలీట్ చేయకపోవడంతో అతనిపై టీచర్లు దాడి చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన టీచర్లే ఇలా దాడికి పాల్పడితే విద్యార్థులకు ఏమి పాఠాలు నేర్పిస్తారని ఏపీ జే ఎఫ్ జర్నలిస్ట్ నాయకులు మండిపడ్డారు. ఇలాంటి టీచర్ల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, శ్రీనివాసులు, అరుణ్ కుమార్, శ్రీనివాసులు, మధు, ఆదినారాయణ. జగదీష్, చరణ్, సాయి తదితరులు ఉన్నారు.

# కంబదూరులో పేకాట నిర్వాహకులు అరెస్ట్

కంబదూరు, నవంబర్ 3, ప్రభాతవార్త

కంబదూరు మండల వ్యాప్తంగా పేకాట స్థావరాలను నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై లోకేష్ మీడియాకు తెలిపారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో డీఎస్పీ రవిబాబు, రూరల్ సీఐ నీలకంఠేశ్వర పర్యవేక్షణలో పేకాట శిబిరాలపై నిఘా ఉంచి పేకాట ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై మాట్లాడుతూ కంబదూరు మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదుచేసి వారి భరతం పడతామన్నారు. సామాన్య ప్రజలకు న్యాయం చేయడమే పోలీసుల కర్తవ్యం అన్నారు.

# ఏపీ బ్రాహ్మణ మెగా జాబ్ మేళా కరపత్రాలు విడుదల


జాబ్ మేళా కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు ,తదితరులు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 3, ప్రభాతవార్త

అమరావతిలో వచ్చే నెల డిసెంబర్ 13న హిందూకాలేజ్ అఫ్ ఫార్మసీలో ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కరపత్రాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , కళ్యాణదుర్గం బ్రాహ్మణసంఘం సభ్యులతోకలసి టిడిపి ప్రజా వేదికలో విడుదల చేశారు.ఈ మెగాజాబ్‌మేళాకు దాదాపు 50కుపైగా మల్టీనేషనల్ కంపెనీలు వస్తున్నాయని 10 వ తరగతి, ఐటిఐ, ఎనీ డిగ్రీ, బీటెక్, బీఫార్మసీ, ఎమ్ ఫార్మసీ చదివి అనుభవం కలిగిన ఎవరైనా మెగా జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు.

# రసాయన వ్యర్థాలపై గార్మెంట్స్ యాజమాన్యానికి ఫిర్యాదు ..

పరిగి అక్టోబర్ 3(ప్రభాత వార్త):


పరిశ్రమ రసాయన వ్యర్థాలను పరిశీలిస్తున్న స్థానిక బీజేపీ నాయకులు

స్థానిక మండల పరిధిలోని కాలువ పల్లి దగ్గర గల నిషా డిజైన్స్ గార్మెంట్స్ పరిశ్రమలోని రసాయన వ్యర్థపు నీరు పైపు లీకేజీ తో దగ్గరనే ఉన్న జయ మంగళి నదిలో కలుస్తున్న వైనం పత్రికలో ప్రచురణ రావడంతో దీనిపై స్పందిస్తూ పరిగి బిజెపి నాయకులైన వేణుగోపాల్ రావు పరిశ్రమ యాజమాన్యంతో కలిసి ఈ వ్యర్థాలు బయటికి రావడంతో పశుపక్షాదులు వీటిని సేవిస్తే రోగాల భారీన పడే అవకాశం ఉంది మరియు ఈ నీరు భూములోకి ఇంకి భూగర్భ జలాలు కలుషితం అయ్యి త్రాగునీరు రసాయన నీ రుగా మారి గ్రామ ప్రజలు కూడా రోగాల బారిన పడే అవకాశం ఉందని గ్రహించి యాజమాన్యానికి తెలియజేశారు వాటిని త్వరితగతిన బాగు చేసి రసాయన నీరును సాధ్యమైనంత బయటకు రాకుండా చేయాలని కోరారు అదే విధంగా గార్మెంట్స్ యాజమాన్యాన్ని ప్రశంసిస్తూ మా గ్రామ తదితర ప్రాంతవాసులకు ఉపాధి ఉద్యోగాలు ఇచ్చి ఒక రకంగా నిరుద్యోగ సమస్యను లేకుండా ఉపాధి కల్పిస్తున్నారని వ్యక్తపరిచారు. అదేవిధంగా యాజమాన్యం గ్రామంలో పలు,సేవ కార్యక్రమాలపై చొరవ చూపి సామాజిక సేవ చేస్తే మరింత బాగుంటుంది తెలియ జేశారు అందుకు అనుగుణంగా యాజమాన్యం రాబోవు రోజుల్లో పలు సేవా కార్యక్రమాలు మా గార్మెంట్స్ పరిశ్రమ యాజమాన్యం తరపున సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు శీవి మూర్తి, సంపత్ కుమార్, ఎంపీటీసీ చంద్ర రెడ్డి, శ్రీనివాసులు, గురు ప్రాసాద్, బద్రి నాథ్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్కిల్ డే వేడుకలు

అగళి, నవంబర్ 3 ప్రభాతవార్త


విద్యార్థులు వారి ప్రతిభను చూపుతున్న దృశ్యం

అగళి ఆదర్శ పాఠశాల, కళాశాలలో బ్యూటీ అండ్ వెల్‌నెస్, ఐటి టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో స్కిల్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థులు ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించడం, విద్యార్థులు వివిధ కార్యక్రమాలు హెయిర్ స్టైల్, ఫేషియల్, మేకప్, నెయిల్ ఆర్ట్ , స్కిన్ కేర్ తదితర విషయాలను చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బ్యూటీరంగంలో ప్రాక్టికల్ జ్ఞానం, సృజనాత్మకత ఎంతముఖ్యమో తెలియజేశారు. ఐటివిభాగంలో విద్యార్థులు వివిధకంప్యూటర్ ప్రజంటేషన్‌లు, డేటా ఎంట్రీ, డిజిటల్ డిజైన్స్, కోడింగ్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒకే షనల్ ట్రైనర్ నాగరత్నమ్మ, చంద్రబాబునాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా ఇసుక ట్రాక్టర్ల పట్టివేత


జప్తు చేసిన ఇసుక ట్రాక్టర్లు

పరిగి నవంబర్ 3 (ప్రభాతవార్త ):

స్థానిక మండల పరిధిలోని జయమంగళి నదిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను కర్ణాటక తదితర ప్రాంతాలకు తరలిస్తున్న ట్రాక్టర్లనుసీజ్‌చేసి కేసునమోదుచేసినట్లు ఎస్ఐరంగడుయాదవ్ తెలియజేశారు

# విద్యార్థులు జ్ఞానం వైపు అడుగులు వేస్తూ విజ్ఞానవంతులు కావాలి..


ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులకు హౌస్ మాస్టర్ బ్యాడ్జీలు ప్రధానం చేసిన సిఐ

ధర్మవరం రూరల్ నవంబర్ 3 ప్రభాతవార్త

విద్యార్థులు జ్ఞానం వైపు అడుగు వేస్తూ విజ్ఞానవంతులు కావాలని రామగిరి సీఐ వల్లాల శ్రీధర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని రుషి విద్యాలయంలో ఇన్వెస్టర్ సేర్మనీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగాహాజరయ్యారు ఈ సందర్భంగా సీ ఐ మాట్లాడుతూ ఐక్యత, సోదర భావం, సంస్కృతిని కాపాడడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకుఉపాధ్యాయులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టడం అందరినీ ఆకట్టుకుంది అనంతరం డీన్ భాస్కర్ రెడ్డి , ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్, సిపిఓ రవీంద్ర మాట్లాడుతూ ఎన్నికైన వారందరూ తమ విధులను బాధ్యతతో సక్రమంగా నిర్వర్తించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని ఓటు ద్వారా మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థి దశ నుండే పిల్లలు రాజకీయ అవగాహన కలిగి సమ సమాజాన్ని స్థాపించేలా ప్రయత్నం చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక జ్ఞాన సింధువు కావాలని పిలుపునిచ్చారు సిఐ చేతుల మీదుగా హౌస్ మాస్టర్స్, మిస్టర్స్, కెప్టెన్, వైస్ కెప్టెన్, హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్ కు బ్యాడ్జీలు ,కండువాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ రంగారెడ్డి తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

